విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

706829

సంపుటి 24 సంచిక 255 | విజయవాడ 23-12-74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

భారత్ సంపర్కమునకు పోర్చుగీస్ పౌరులకు అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

పోర్చుగీసు పౌరులు వీసాలు లేకుండా యిప్పుడు భారతదేశాన్ని సందర్శించవచ్చును. క్రమబద్ధమైన తాత్కాలిక పాసుపోర్టులుగల విదేశీ యాత్రికులరీతిలో, పోర్చుగీసు పౌరులుకూడా భారతదేశంలో పర్యటించేందుకై భారత ప్రభుత్వం సౌకర్యాలను విస్తృతపరచింది. వీసాలు లేకుండా కేవలం లాంతింగ్ పర్మిట్లపై విదేశ యాత్రికులు భారతదేశంలో 28 రోజుల వరకు వుండవచ్చును.

రూపాయి మారకంపై పోలెండ్‌తో వాణిజ్యం

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22

రానున్న మూడు సంవత్సరాలలో రూపాయి మారకంపై వాణిజ్యాన్ని కొనసాగించేందుకు పోలెండ్ అంగీకరించింది

రెండు దేశాల మధ్య నిన్న రాత్రి జరిగిన వాణిజ్యం, చెల్లింపుల ఒప్పందంలో యీ విషయాన్ని పేర్కొనడం జరిగింది

డిసెంబర్‌తో ముగిసే ప్రస్తుత వాణిజ్య ఒప్పందం స్థానే కొత్త ఒప్పందం అమలులోకి వస్తుంది ఒప్పందంపై వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ వై. టి. షా, పోలెండ్ విదేశ వాణిజ్య శాఖ ఉప మంత్రి స్టెఫన్ పెర్కొనిబ్‌లు సంతకాలు చేశారు,

సోవియట్ యూనియన్ తరువాత తూర్పు యూరప్‌లో అత్యధిక ఎగుమతి భాగం పోలెండ్‌తోనే వాణిజ్యం జరుగుతున్నది.

1973 లో రెండుదేశాల మధ్య రు 85.57 కోట్ల మేరకు 1974 లో రు. 200కోట్ల మేరకు వాణిజ్యం జరిగింది. 1975 వాణిజ్యానికి సంబంధించి వచ్చే నెలలో చర్చలుజరుపుతారు.

రానురాను, మన సంస్థ, శాసనసభ లాగా మారిపోతోంది.

అయుధ సాయంపై నిషేధం

షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, డిసెంబరు 21

భారత - పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత మైత్రి కొనసాగేందుకు వీలుగా భారత ఉపఖండంలోని దేశాలకు విదేశాలు ఎవీ ఆయుధ సరఫరా చెయ్యకుండా నిషేధం విధించవలసిందిగా షేక్ అబ్దుల్లా నేడు విజ్ఞప్తి చేశారు.

వళ్ళిమానియాలోని దేశాలకు, ఉపఖండంలోని దేశాలకు అగ్రరాజ్యాలు అమెరికా, సోవియట్ యూనియన్‌లు ఆయుధ సరఫరా నిలిపివేస్తే యీ రెండు ప్రాంతాల్లోను యుద్ధాలు రావని అబ్దుల్లా స్పష్టంగా పేర్కొన్నారు.

"భారత-పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు తిరిగినెలకొల్పుకోవాలి" అనే అంశంపై అఖిల భారత యువజన సంస్థ ఆధ్వర్యంలో పేరుతో స్థానిక యువజన సంస్థ ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో అబ్దుల్లా ప్రసంగిస్తూ పై ప్రకటన చేశారు.

ఉపఖండంలోని దేశాల సంస్కృతి, ఆర్థిక వ్యవస్థలు, ఒకే దేశానికి చెందిన వ్యక్తుల లాగా పరస్పరం అతీయంగా వివిధ కలిని వున్న దృష్ట్యా, ఆదేశాలమధ్య సత్సంబంధాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు.

భారత, పాకిస్తాన్‌లమధ్య సత్సంబంధాలు ఏర్పరచేందుకై న్యాయం, ఉన్నత విలువలకోసం తన జీవితాన్ని అర్పించి మహాత్మాగాంధీ ప్రదర్శించిన నైతిక స్థాయిని ఉభయదేశాలు అందిపుచ్చుకోవడం అవసరం అని చెప్పారు.

దేశంలో నైతిక విలువలు పరిఢవిల్లేందుకు గుర్యాయనీ, తిరిగి పూర్వవుద్ధతిలో, నైతిక విలువలను పునరుద్ధరించవలసిందిగా, ఉపఖండంలో శాంతి, స్నేహాలు నెలకొనేందుకు కృషి సలపవలసిందిగా కాదని, తెలిపారు.

ఉన్ని కొనుగోలుకు ప్రభుత్వం పరిశీలన

మంత్రి కేశవులు వెల్లడి

విశాఖపట్నం, డిసెంబరు 21

ఖాదీ కమిషన్‌తోకలసి రాష్ట్రప్రభుత్వం ఉన్ని ఉత్పత్తిదారుల నుండి ఉన్ని కొనుగోలుచేసే విషయం పరిశీలనలో వుందని చేనేత పరిశ్రమశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు తెలియచేశారు.

రాష్ట్రంలో ఉన్ని ఉత్పత్తిదారులకు సక్రమమైన ధరలభించేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలో ఇదొక భాగమని ఆయన తెల్పారు.

రాష్ట్రంలో నాలుగు రు8కోట్ల విలువైన ముడివున్ని ఉత్పత్తి కాగా, అందులో 20 శాతం మాత్రమే రాష్ట్రంలో ఉపయోగించడం జరుగుతుందని తెల్పారు.

మిగతాది అతి తక్కువ ధరకు ఉత్పత్తిదారులు అమ్ముకోవడం జరుగుతున్నదని, హరియానా, పంజాబులాంటి రాష్ట్రాలు ఇందుమీద సరాసరి ధరకే ఉన్నిని కొనడం జరుగుతున్నదని తెలిపారు.

అభివృద్ధి నిరోధకుల కుట్రలకు సమైక్య ప్రతిఘటన

వామపక్ష ప్రజాతంత్రశక్తులకు శ్రీ చండ్ర రాజేశ్వరరావు పిలుపు

విజయవాడ, డిసెంబరు 22

అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రల కారణంగా దేశ స్వాతంత్ర్యానికి, సర్వతోముఖాభివృద్ధికి ముప్పు ఏర్పడింది. వామపక్ష, ప్రజాతంత్రశక్తులన్నీ ఐక్యంగా యీ ముప్పును నివారించాలని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు నేడిక్కడ పిలుపు యిచ్చారు

విజయవాడలో జరిగిన పార్టీ సభ్యుల సామూహికసభలో జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను త్రిప్పికొనేందుకు జరిగే పోరాటాలు వామపక్ష, ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఏర్పడేందుకు దోహదపడతాయని ఆయన అన్నారు

కేంద్రంలో, రాష్ట్రాలలో అధికారాన్ని హస్తగతంచేసుకోవాలని అభివృద్ధినిరోధక శక్తులు చాలాకాలంనుండి కుట్రలు ప్రారంభించాయి 1971 లో రాజభరణాలు రద్దు కూడదని, భూసంస్కరణలు కూడదని, స్పష్టంగా ప్రకటించాయి. బ్యాంకుల జాతీయకరణను స్పష్టంగా వ్యతిరేకించాయి. అయితే ప్రజలు ఆ శక్తులను తిరస్కరించారు. దీనితో ఆ శక్తులు తమ కుట్రలను మరో రూపంలో ప్రారంభించాయి. భాష, ప్రాంతీయతత్వాలను రెచ్చగొట్టడం ద్వారా ప్రజలను ప్రక్కదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నాయి. మొదట బొంబాయిలో ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొట్టాయి. కొంతవరకు వలిలాను సాధించాయి, దీనితో ఆస్సాంలో భాషావరమైన ఉద్యమాన్ని లేవనెత్తాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒకే భాష మాట్లాడే ప్రజలమధ్య ప్రాంతీయద్వేషాలను రెచ్చగొట్టాయి. ఆంధ్రప్రదేశ్‌ను విభజించడమే అభివృద్ధినిరోధకశక్తుల లక్ష్యంకాదని దేశాన్ని ముక్కచెక్కలుగా చేయాలన్నదే వాటి లక్ష్యమని కమ్యూనిస్టుపార్టీ ముందుగానే గ్రహించింది. కమ్యూనిస్టుపార్టీ యీ విభజనను వ్యతిరేకించి. ఉద్యమానికి వ్యతిరేకంగా పోరాడింది. విజయం సాధించింది. ఆ శక్తుల కుట్రలు విఫలమయ్యాయి.

కొత్త నినాదాలు

అభివృద్ధి నిరోధకశక్తులు మరో విధంగా కుట్రలను తిరిగి ప్రారంభించాయి. అతివాద నినాదాలు చేపట్టారు, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని, సంపూర్ణ విప్లవం తమ ధ్యేయమని ప్రకటించాయి. అసెంబ్లీలు రద్దుకావాలని కోరాయి

అసెంబ్లీలు రద్దయితే అవినీతిపోతుందనీ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పే యీ పార్టీల వెనక అవినీతికరశక్తులులేవా? అవినీతి పోవటానికి అసెంబ్లీలను రద్దు చేయకపోతే ఎలాగను వంసటాకి యింటిని తగలపెట్టినట్లే వుంటుంది.

అభివృద్ధి నిరోధకుల లక్ష్యం. అవినీతికి వ్యతిరేక పోరాటంకాదు. ప్రజాస్వామ్యాన్ని కూలద్రోయడం. ప్రజాస్వామ్యాన్ని కూలద్రోసి తద్వారా నియంతృత్వాన్ని స్థాపించాలన్నదే వారి లక్ష్యం ఇందుకు జయప్రకాశ్‌ను అడ్డుపెట్టుకొని శకుండి యుద్ధం ప్రారంభించారు. పేద ప్రజానీకం యీ ఉద్యమస్వభావాన్ని వెంటనే అర్థంచేసుకున్నారు పెట్టుబడి దారులు, భూస్వాములు ఎవైపున వున్నారో గ్రహించారు. ఆ ఉద్యమం తమ ప్రయోజనాలకు విరుద్ధమైనదని వారు గ్రహించారు. మధ్య తరగతి ప్రజానీకంలో జయప్రకాశ్ ఎట్ల అభివృద్ధి నిరోధకుడన్న అభిప్రాయం లేదు. దేశం ముందుకుపోవాలని, ప్రస్తుత సంక్షోభాన్నుండి బయట పడాలని వాంఛిస్తున్న వారికి జయప్రకాశ్ ఉద్యమంపట్ల భ్రమకల్గింది.

భూసంస్కరణలకొరకు, పోరాటం 75 గుత్తపెట్టుబడిదారులను వ్యతిరేకంగా పోరాటం సాగిద్దామని అందుకు కలిసి వస్తారా అని కమ్యూనిస్టుపార్టీ జయప్రకాశ్‌ను ప్రశ్నిస్తే ఆయన నోరు మెదపలేదు. సైనిక నియంతృత్వంపట్ల ఆయన యింతకు ముందు చేసిన ప్రసంగాలను కూడ మన పార్టీ ప్రజలకు తెలిసింది దీనితో యీ ఉద్యమం స్వభావం ఏమిటో మధ్య తరగతి ప్రజలుకూడ అర్థం చేసుకొనటం ప్రారంభించారు.

హిట్లర్ దారి

కాస్త్రేమ్ హిట్లర్‌కూడ విధంగా అధికారంలోకి వచ్చాడో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. హిట్లర్ కూడ మొదట అవినీతి సమస్యను అయుధంగా తీసుకున్నాడు. తాను సోషలిజం" కోసమే కృషి ప్రారంభించానన్నాడు. అయితే తన ది "జేర్మియ సోషలిజం అని చెప్పాడు ఆయన పార్టీ పేరు "నేషనల్ సోషలిస్టుపార్టీ" (నాజీ) అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం జరిగిందో ఎవరికి తెల్సు తిన్నామో నేను వేరే చెప్పనవసరంలేదు.

తన సంపూర్ణ విప్లవాన్ని అర్థంచేసుకొన్నది మావో మాత్రమేనని జయప్రకాశ్ అంటున్నాడు.

నిజమైన విప్లవం ఏమిటో నిజమైన విప్లవ పోరాటితో యోచిస్తున్నవారే చెప్పగలరు. బీహారు ఉద్యమంలో నక్సలిజం అభిప్రాయాలు గలవాడు కూడ అగ్రగామిగా వున్నాడు. వారంటే నాకు ద్వేషం లేదు. ఏదో సాధించుదామనే వాడు పొరపాటు పోరణిన పోతున్నాడు.

మితవాద అభివృద్ధినిరోధకశక్తులు, కొన్ని అతివాదశక్తులు బీహారులో కలిసి పనిచేస్తున్నాయిమరోక్కవిషయం బీహారుగూర్చివేసు ఎందుకు యింతగా చెపుతున్నానంటే బీహారులో కేంద్రీకరించిన అభివృద్ధినిరోధక శక్తులు ఆ రాష్ట్రానికే పరిమితమైనవికావు దేశంలోగల అన్ని శక్తులు అక్కడ కేంద్రీకరించాయి.

పార్టీ అవసరత

భారతకమ్యూనిస్టుపార్టీ వీరోచిత ఉద్యమపు వ్యవహారాన్ని దెబ్బకి దాని వల్ల ఎప్పటికీ ముప్పును పాలముందుగా పసిగా అంచనా వేసింది. పేదప్రజానీకంలో, శ్రామిక జనశేణిలో బలమైన పునాదిగల మన పార్టీ పర్యశక్తులను మోహరించింది. రాష్ట్ర పోలీసు యంత్రాంగం అభివృద్ధి నిరోధక శక్తులకు వత్తాసుగా విలచినప్పటికి సుశిక్షితులైన వలంటీర్లు ఎంతో ధైర్యంతో పోరాడారు. ప్రతి సభను నిర్వహించటానికి ఎంతో కృషి చేయవలసివచ్చింది. జయప్రకాశ్‌తో రాజీచేసుకోవాలని ప్రయత్నించిన పూర్తివాద కాంగ్రెసుపార్టి నాయకులు ఉద్యమం ప్రారంభమైన ఎంతో కాలానికిగాని దేశ స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి అందు వలన కలిగే ముప్పును సరిగా గ్రహించలేకపోయారు. కమ్యూనిస్టుపార్టీ కృషి కారణంగా ఆ పార్టీ నిజరకు జయప్రకాశ్ ఉద్యమానికి వ్యతిరేకంగా నిలిచింది.

జయప్రకాశ్ ఉద్యమం నిష్ఫలమయింది. బీహారులో లాభంలేదని జయప్రకాశ్ తన మకాన్ని ఢిల్లీకి మార్చారు కమ్యూనిస్టుపార్టీ బలంగా వున్న చోట్ల ఉద్యమాలు ప్రారంభించకూడదని ఆయా రాష్ట్రాల్లో పరిస్థితుల్నిబట్టి తగిన నినాదాలు ఇవ్వాలని వారు

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ మహాసభకు చిలీ కమ్యూనిస్టుపార్టీ సౌహార్ద ప్రతినిధి

విజయవాడ, డిసెంబరు 22

చిలీకమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వాల్‌దాబ్లీట్‌బామ్ విజయవాడలో జరుగనున్న భారతకమ్యూనిస్టు పార్టీ 10వ మహాసభకు సౌహార్ద ప్రతినిధిగారాలోకొన్నట్లుగోర్జ్ హర్జ్‌ద్వారా మన్య శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ జరిగిన పార్టీ సభ్యుల సమావేశంలో వెల్లడించారు

విరాళాలకై శ్రీ దాసరి విజ్ఞప్తి

10 వ మహాసభకు పార్టీ సభ్యులు, సానుభూతిపరులంతా పరిధిగా విరాళాలివ్వాలని, తురుగ్గా నిధి సమకూర్చాలని ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు, అహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు జనరల్‌బాడీలో విజ్ఞప్తిచేశారు.

ఎదురు పెరుగుదల దృష్ట్యా మహాసభకు అందవలసిన నిధులు మించిన అప్పు కాబోతోందని చెప్పారు. మహాసభకు రు. 7 లక్షలవరకూ ఇప్పు కావచ్చు

వ్యక్తి తక్కువగా ఉంది కనుక కార్యకర్తలంతా రంగంలోకిదిగి అమూల్యమైన కాలాన్ని వినియోగించుకోవాలి అన్నారు.

కీలకమైన తరుణంలో మహాసభ ఇక్కడ జరగడం ఆంధ్రప్రదేశ్‌కు గౌరవమనీ, రాష్ట్రంలో జాతీయ ప్రజాతంత్ర ఉద్యమపురోగతిలో ఈ మహాసభ ఒక మలుపు కావాలనీ ఆయన తెలిపారు.

వుదుచ్చేరి గవర్నర్‌ను వెనక్కు పిలిపించాలి

భూపేష్ డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 21

వుదుచ్చేరి గవర్నర్ శ్రీ చెడ్డిలాల్ వరిపాలనను నిర్వహించడంలో అసమర్థుడని తేలిపోయిందని, అందుచేత ఆయన్ను వెనక్కి పిలిపించాలని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో డిమాండ్ చేశారు.

వుదుచ్చేరికి పంపబడిన అప్రూవ్‌డ్ బిల్లుపై చర్చలో పాల్గొంటూ ప్రజల కోర్కెలకు విన్నంగా చెడ్డిలాల్ వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. శ్రీ చెడ్డిలాల్ ప్రవర్తనపట్ల విరసన తెలిపారు. వుదుచ్చేరిలో రాష్ట్రపతి పాలనను పొడిగించటాన్ని విమర్శించారు. ప్రాతిపదిక ప్రభుత్వాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వుదుచ్చేరిలో ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితికి రాష్ట్ర గవర్నరుగాని, కేంద్ర ప్రభుత్వంగాని బాధ్యులవారని అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణాబ్‌ముఖర్జీ పర్యటన సమాధానమిస్తూ తెలిపారు. మంత్రి సమాధానం అనంతరం బిల్లును సభ ఆమోదించింది.

భారత-భూటాన్ సంబంధాలకు మరింత దోహదకరం

తన పర్యటనపట్ల భూటాన్ రాజు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

భారత్-భూటాన్ ప్రజలమధ్య అత్యంత పన్నిహితంగావున్న సంబంధాలకు, తన భారతదేశ పర్యటన మరింతగా దోహదం చేయగలదనిభూటాన్ రాజు జిగ్మీసింగే వాంగ్‌చుక్ పేర్కొన్నారు.

భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ గౌరవార్థం భూటాన్‌రాజు వాంగ్‌చుక్ జరిపిన విందులో ప్రసంగిస్తూ, భారత దేశ సీనియర్ నాయకులతో తాను జరిపిన సంప్రతింపులు సంతృప్తికరంగా వున్నాయని ఆయన తెలిపారు,

చరిత్రలో ఒక మహత్తర సంబంధాన్ని పటిష్టంగా వున్న ప్రస్తుత పరిస్థితిలో భారత దేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వహించడం అదృష్టమేనని ఆయన అన్నారు.

ఉభయదేశాల నాయకుల మధ్య జరిగిన సంప్రతింపులు అత్యంత సంతృప్తికరంగాను, సహాయకారిగాను వున్నాయని భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ భూటాన్‌రాజు వాంగ్‌చుక్ ప్రసంగానికి సమాధానంగా చెప్పారు.

ఇటావాలో బాష్పవాయు ప్రయోగం

లక్నో, డిసెంబరు 21

ఇటావాలో నేడు రెండవ రోజుకూడా అశాంతిని సృష్టించ ప్రయత్నించిన విద్యార్థులను చెదరగొట్టేందుకుపోలీసులుబాష్పవాయువును ప్రయోగించినట్లు రాష్ట్ర ప్రభుత్వ సమాచారం యిక్కడగల అందింది

అంతకుముందు నాలుగైదువందలమంది విద్యార్థులు ఇటావాలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కర్రలతో దాడిచేసి నాలుగు వ్యక్తులను తగులబెట్టారు. దాంతో విద్యార్థులకు, ఎగ్జిబిషన్ అధికారులకు మధ్య ఘర్షణలు జరిగాయి.

పోలీసులు రెండుజట్లుగా విద్యార్థులు కర్రలు పట్టారు, ఒక మేజిస్ట్రేట్, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, కొందరు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు 144 సెక్షన్ క్రింద విధించబడ్డ ఆంక్షలు ఉల్లంఘించి ఏర్పడిన విద్యార్థి సంఘాలన్నీ మూసివేయబడ్డాయి.

జిల్లా అధికారులు కొందరు విద్యార్థులతో సహా 86 మందిని అరెస్టు చేశారు; విద్యార్థులలో ఒకరివద్ద పొడుగాటి కత్తివుంది.

యూనివర్శిటీలలో సంస్కరణలు

బీహారు ప్రభుత్వ నిర్ణయం

పాట్నా, డిసెంబరు 22

రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో విద్యా విషయకంగా, పరిపాలనా సంబంధంగా మరింత క్రమశిక్షణను ప్రవేశ పెట్టబడు బీహారు ప్రభుత్వం యూనివర్శిటీ సంస్థలను పునర్ నిర్మించి ప్రజాస్వామికం చేయాలని నిర్ణయించిందని అధికారవర్గాలు తెలిపాయి

టీచర్లు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని కూడా నిషేధించే విషయాన్ని పరిశీలిస్తుంది

ప్రభుత్వంప్రవేశ పెట్టబోయే కొత్త బిల్లు ముసాయిదాలో టీచర్లు ప్రవర్తనా నియంత్రణల్లో ఏ టీచరు కూడా రాజకీయ ఆందోళనలో పాల్గొనకూడదని, ఏ రాజకీయపార్టీలో సభ్యులు కాగూడదని పేర్కొనబడికది.

1972 లో జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు త్వరలో ప్రవేశ పెట్టబడుతుంది.

బీహారు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ జవార్ హుసేన్ నాయకత్వాన ఏర్పాటు చేయబడిన 'యూనివర్శిటీ సంస్కరణల కమిటీ' సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం యూనివర్శిటీ సంస్థల్లో టీచర్లకు, విద్యార్థులకు నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ప్రాతినిధ్యం యివ్వడానికి, యూనివర్శిటీ సంస్థల్లో కొన్ని కొత్త పోస్టులను సృష్టించడానికి నిర్ణయించింది.

ప్రొ-వైస్-ఛాన్సలర్లు, విద్యార్థుల సంక్షేమాన్ని చూచుటకు డీన్లు, సిండికేట్‌కు బదులు కార్యవర్గ మండలి, ఎకడమిక్ కౌన్సిల్‌కు బదులు, ఉన్నత విద్యామండలి, లాంటివి ఏర్పాటుచేయబడతాయి.

సెనెట్‌లో యూనివర్శిటీ విద్యార్థిసంఘం అధ్యక్షులను, నాన్ టీచింగ్‌స్టాఫ్ ప్రతినిధికి కూడా ప్రాతినిధ్యం యివ్వాలనుకుంటు.

రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సులు సమర్పించిన ఛాన్సలర్ (గవర్నర్) ప్రో వైస్ సి.ఛాన్సలర్‌ను నియమించడంజరుగుతుంది. అలాగే రిజిస్ట్రార్ హోదాను తగ్గిన టీచరీను కూడా ఛాన్సలర్ ప్రతినిధిగా నియమించుతారు.

ఆరోపణలకు యాదవ్ తిరస్కృతి

నాగపూర్, డిసెంబరు 21

నిన్న రాజ్యసభలో బి యార్. డి. నాయకుడు ఆరోపించినట్లు తనకు లైసెన్సు మంజూరు కొరకు ఎట్టి సంబంధం లేదని కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడిక్కడ తెలిపారు.

రాబోరే తనపై ఆరోపణ చేసినప్పుడు, తాను రాజ్యసభలో లేనని నేడిక్కడ యాదవ్ పత్రికలవారికి చెప్పాడు.

తనపై ఆరోపణ చేసినట్లు, తాను లక్నోలో ఏ పారిశ్రామిక పేత్రకు రు 80 లక్షలకు దిగుమతి లైసెన్సు మంజూరు చెయ్యలేదని, అందుచేత బ్లాక్‌మార్కెటులో లైసెన్సు అమ్మేన సమస్యేలేదనీ ఆయన స్పష్టీకరించాడు.

రాజ్యసభలో రాబోరే చేసిన ప్రకటన దాన్యకారహితమనదీ, ఎట్టి ఆధారంలేనిదీ అని అయన తెలిపారు.

సుమారు 3 సంవత్సరాల క్రితం శ్రీ శ్రీమతి సుచేత కృపలానీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుండగా, అధికారులు వేధించుతిరిగుతున్నారనీ అందుచేత లక్నోకు చెందిన ఒక యువ పారిశ్రామికవేత్తకు లైసెన్సు యివ్వవలసిందిగా కోరారనీ చెప్పారు. అందువల్ల ఆ పారిశ్రామికవేత్తను వేధించవద్దని తాను, అందుకు సంబంధించిన అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.

ప్రజా ప్రతినిధిగా, ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూడవలసిన బాధ్యత, హక్కు తనకు కలదని. ఏమ్యాయలు ఎవరైనా వచ్చి నన్నడుగు బాటిని పరిశీలించవలసి వుంటుందని అయనచెప్పారు ప్రత్యేకించి పైదిక్కు పండర్సులో మాత్రం అవ్వటి ముఖ్యమంత్రి నుచేకా తృణలాసి తనతో చెప్పారనీ ఆ పారిశ్రామికవేత్తకు సంబంధించిన వ్యవహారాలు విశ్వసనీయమైనవనే అంశం అలవెలు తెలిపే పుకిడివుంటుందని కూడా ఆయన వివరించాడు.

ప్రదేశ్ పుగాకు రైతుల మహాసభ

1975 జనవరి 5 వ తేదీన ఒంగోలులో

ఒంగోలు, డిసెంబరు 22

ప్రకాశంజిల్లా ఒంగోలులో 1975 జనవరి 5 వ తేదీన ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతుల మహాసభ జరుగుతుంది. అహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ దివి శంకరయ్య, ఎం. ఎల్. ఎ. వుంటారు.

ఈ సంవత్సరం పొగాకు ఉత్పత్తి ధరలు రెట్టింపు పెరిగిపోయాయి. ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగాయి పొగాకు ధర ఎకరానికి రు. 300 నుండి రు. 600 లకు పెరిగింది. గత సంవత్సరం పొగాకు వర్తకులు ముఖ్యమంత్రి ఎదుట అంగీకరించిన ధరలను అమలు జరపలేదు. గత సంవత్సరం పోవర్సుకు నేటివరకు రైతులకు డబ్బు చెల్లించలేదు ప్రతి గ్రేడు పొగాకు ధరలు 50 శాతం హెచ్చించవలసిందిగా రైతులు కోరుతున్నారు.

పై సమస్యలన్నింటిపైనా మహాసభలో చర్చలజరిపి, నిర్ణయాలు తీసుకోబడతాయి

మహాసభలో శ్రీ యుతులు వై. వి. కృష్ణారావు, ఎం. ఎల్. సి., పూలసుబ్బయ్య, వేమూరిపల్లి శ్రీకృష్ణ (శాసనసభ ప్రతిపక్ష నాయకులు) ప్రసంగిస్తారు.

ఇల్లూరిపడ్డు ఫైర్‌మన్‌కు, సమితుల అధ్యక్షులకు ఆహ్వానాలు పంపబడ్డాయి.

అహ్వానసంఘం కార్యదర్శిగా శ్రీ నాతాని వెంకటస్వామి వుంటారు.

శ్రీ బలయ్య మృతి

కరీంనగర్ ఆర్. టి. సి. కార్మిక నాయకులు

కరీంనగర్, డిసెంబరు 21

కరీంనగర్ ఆర్. టి. సి. డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్న శ్రీ బి. బలయ్య యినా10వతేదీన హఠాత్మరణించారు

కరీంనగర్ డిపో నర్సంపేట యూనియన్‌లో శ్రీ బలయ్య చాలా చురుకైన నాయకునిగా పనిచేస్తూ వచ్చారు.

అంతిమ యాత్రలో ఆర్. టి. సి జిల్లా మేనేజర్, ప్రాంతి కార్యదర్శి, యితర కార్మికులు పాల్గొన్నారు. అంతిమయాత్రా అనంతరం జరిగిన సంతాపసభలో రెండు నిమిషాలపాటు మౌనాన్నిపాటించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

కంట్రోలుబట్టి పంపిణీ విఫలం:

పి. టి. ఐ. సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 22

ప్రజలు సర్వసామాన్యంగా ఉపయోగించే స్టాండర్డ్ బట్ట కొరత, పంపిణీ యంత్రాంగం తగినంతగా లేకపోవడం, అన్ని స్థాయిలోను అభ్యంతరకరమైన పద్ధతులు అవలంబించడంవల్ల, రెండు సంవత్సరాల క్రితం ఏ లక్ష్యంతో ప్రవేశ పెట్టబడిందో ఆ లక్ష్యం నెరవేరలేదని దేశ వ్యాప్తంగా జరిపిన పరిశీలనలో బయటపడింది.

ఉత్పత్తి, పంపిణీ స్థాయిలలో అనేక మార్పులు చెయ్యడంవల్ల, ఆ పథకం వక్రమంగా అమలు జరగలేదని పి. టి. ఐ. దేశంలోవున్న తన సంస్థలద్వారా జరిపించిన పరిశీలనలో బయటపడింది.

మహారాష్ట్రలోని అర్థికంగా వెనకబడిన వర్గాల ప్రజలు స్టాండర్డు బట్ట తీసుకోవడానికి దేశంలో అనేకప్రాంతాలలో పెద్ద పెద్దక్యూలలో నుండిపోవలసి వచ్చినదనీ, యింతకీ వారికి పంపిణీ చేసిన గుడ్డ ఏ మూలకు దాగుండ లేదనీ, చీరలు, ఎండలు, దొక్కాగుడ్డలు, డ్రెస్సు వగైరా చౌక రకం బట్టలు ప్రజలకు ఎక్కువగా లభించలేదనీ తెలిసింది.

లాంగ్‌క్లాత్, దొక్కాగుడ్డల ఉత్పత్తి కోసం ఇన్పుట్ కమిషనర్ నిర్ణయించిన రకాలు, కనీస నాణ్యతకు సంబంధించిన ప్రమాణాలు ఏమాత్రం చాలవనీ తెలిసింది.

2 వేల మందితో ప్రదర్శన

బూదిరాజు, డిసెంబరు 21

ప్రతి గ్రామంలో చౌకదిపోలు పెట్టాలని, కోయిల్‌పట్టి తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని నినదిస్తూ రెండు వేలమంది వ్యవసాయ కార్మికులు ప్రదర్శన జరిపారు.

300 మంది మహిళలుకూడా పాల్గొన్న యీ ప్రదర్శనకు కమ్యూనిస్టు, ఎ.డి.ఎం కె పార్టీల నాయకత్వం వహించాయి.

కోయిల్‌పట్టి ఆర్. డి. ఓకు వారికి మెమోరాండం యిచ్చారు.

వారికోర్కెలు సానుభూతితో పరిశీలించబడ్డాయని ఆర్. డి. ఓ. ప్రదర్శకులకు హామీ యిచ్చారు. కరువు పరిహార కార్యక్రమాలు అమలుకు ఉత్తరువులు తీసుకున్నట్లు చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ప్లీనరీ సమావేశం

విజయవాడ, డిసెంబరు 22

మార్క్సిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్లీనరీ సమావేశం నేడు ప్రారంభమైంది. రాష్ట్రం మొత్తంగా 105 గురు సభ్యులు హాజరయ్యారని కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

శ్రీయుతులు పి. సత్యనారాయణ, యం. సుబ్బారావు, శ్రీమతి యం స్వర్ణకుమారి అధ్యక్షవర్గంగా ఎన్నికయ్యారు.

ముందుగా ప్రఖ్యాత లిటిక్ కమ్యూనిస్టు నాయకులు కిజనీ పామిదత్తు మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నవభారత నిర్మాణాన్ని శ్రీ సుందరయ్య ప్రవేశపెట్టారు ఇంకా పార్టీ నాయకులు ముజఫర్ అహ్మద్, హరేకృష్ణ కోనార్, పి. హెచ్. కనకల్ తదితరులు కూడా జోహార్లర్పించారు.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నివేదిక యిచ్చారు. పెట్టుబడిదారీ ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని, కమ్యూనిజం వైపు పోవడిస్తు దేశాలు పాటిస్తున్న పురోగతిని ఆయన వివరించారు. వియత్నాం, లేక

విశాలాంధ్ర

1974 డిసెంబరు 23 సోమవారం

ప్రభుత్వ వైఫల్యాలకు బలిపశువులు ఉద్యోగులా?

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యివ్వవలసిన కరువు భత్యం బకాయిలపై పార్లమెంటు ఉభయసభలలో ప్రభుత్వపై ఖరికి నిరసనగా ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. లోక్‌సభలో ప్రకటనచేస్తూ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వేతన పరిస్థితిని సమీక్షించిన తర్వాతనే డి. ఏ. బకాయిలపై నిర్ణయం తీసుకోవడం సాధ్యమని సమస్యను దాటవేశారు. రాజ్యసభ ప్రసుతి సమావేశం చివరిరోజున ఆయన సహచరుడు శ్రీ ప్రణాబ్ ముఖర్జీ కూడా యిలాంటి అస్పష్ట, అనిర్దిష్టమైన వైఖరినే పునరుద్ఘాటించారు. ఇది పూర్తిగా అసమర్థనీయం, అన్యాయం.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు యివ్వమంటున్నది కొత్త స్కేళ్లు కాని, అల వెన్నులు కావు ఉద్యోగులు ఎంతగానో నిరసించిన పే కమిషన్ సిఫారసుల మేరకే ప్రభుత్వమే స్వయంగా అంగీకరించినట్లు గత సంవత్సరంలో ధరల పెరుగుదలను బట్టి ఉద్యోగులకు యిప్పటికి మూడు దఫాలుగా అదనంగా కరువు భత్యం యివ్వవలసివుంది. ఈ నెల ముగిసిన తర్వాత కొత్తగా నిర్ణయింపబడే జీవన వ్యయ సూచిక ననుసరించి మరోసారి కరువు భత్యం పెంచవలసివుంటుంది. మొత్తంగా యివ్వతేలినట్లు ప్రభుత్వం అంగీకరించిన ఈ డి.ఏ. చెల్లింపులకు పార్లమెంటు ఆమోదం కొరకు ఈ సమావేశంలో సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదనలలో కేటాయింపు చేయకపోవడం ఏ విధంగా సమర్థనీయం? ధరల పెరుగుదలకు గాని, పదేపదే మంత్రులు చేస్తున్న వేతన సమీకరణలో వైఫల్యాలకు గాని, ప్రభుత్వ ఆర్థిక విధానాలు కాక ఉద్యోగులేలా బాధ్యులు?

పెరుగుతున్న ధరలతో, పస్తులతో, అర్థాకలితో రోజులు గడవక దుర్భరావస్థలో వున్న ఉద్యోగులకు తాత్కాలిక పరిహారంగానే యివ్వవలసిన డి. ఏ. బకాయిలను వాయిదా వేస్తే ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందా? తరువిధానాల వల్ల బలిసిన సంపన్న వర్గాలను యథేచ్ఛగా వదిలి ఉద్యోగులను బలిపశువులు చేయడమా?

తమిళనాడు ప్రభుత్వ తప్పుడు ఆహార విధానం:

కమ్యూనిస్టు నాయకులు శ్రీ కళ్యాణసుందరం విమర్శ

మద్రాసు, డిసెంబరు 21

తమిళనాడు రాష్ట్రంలో ఆహార కొరతకు డి. ఎం. కె. ప్రభుత్వ తప్పుడు ఆహార విధానమే కారణమని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. కళ్యాణసుందరం విమర్శించారు.

అయన ఒక ప్రకటనచేస్తూ 20 లక్షల టన్నుల ధాన్యం అవసరమని యిటీవల శాసనసభలో ఆహారమంత్రి శ్రీ ఎ. నాగనాథన్‌స్వామి చేసిన ప్రకటన, ఇప్పటికి రాష్ట్రం ఆహార విషయంలో స్వయంపోషకమే కాకపోతే, దాదాపు మిగులు రాష్ట్రం కూడా నని ప్రభుత్వం చేసే వాదనను తరస్కరించిందని పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు తర్యలు తీసుకొనటానికి బదులు కొరత గురించి ప్రజలలో భ్రమలు కలిగించ వద్దని అయన ప్రభుత్వాన్ని కోరారు.

దాదాపు లోతుచేయించడం, త్రవ్వించడం ద్వారా ప్రాగేటిపై పొరల్యాలు, నీటి పారుదలకు ప్రభుత్వం వెంటనే తర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజేశ్వరరావు పిలుపు

(1 వ పేజీ తరువాయి)

విర్చ యించుకున్నారు. దేశవ్యాపితంగా బహిరంగ సభలు ఉద్యమాలను నిర్వహించాలని అభివృద్ధి నిరోధక శక్తులు నిర్ణయించాయి.

ఫాసిజం వస్తే?

ఫాసిజం వస్తే అతివాద శక్తులు బలపడతాయని ఎవరైనా భ్రమిస్తే అంతర్జాతీయ పుదనలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. స్పెయిన్‌లో 30 సంవత్సరాల క్రితం ఫాసిజం వస్తే ఏం జరిగింది? ఇండోనేషియాలో ఏం జరిగింది? చిలీలో ఏం జరుగుతున్నది? అమ్యుదయ శక్తులను తుడిచిపెయాలని ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తాయి.

జయప్రకాశ్ ఉద్యమం విజయవంతమయితే ఫాసిజానికి దారితీస్తుంది అయన ఉద్యమంలో పాల్గొంటూ ఉద్యమాన్ని వామపక్షంవైపు తిప్పాలనుకుంటే ఆ ఉద్యమ నాయకులైన అభివృద్ధి నిరోధకులు ఆ వామపక్షాలను అప్పటివరకు ఉపయోగించుకొని ఆ తరువాత వూడకోత కోస్తాయి.

మార్క్సిస్టుల పిల్లి మొగ్గలు

జయప్రకాష్ ఉద్యమం పట్ల మార్క్సిస్టు పార్టీ నాయకులు చేస్తున్న ప్రసంగాలు పొంతన లేకుండా వున్నాయి. సెంట్రల్ కమిటీ ఒక తీర్మానం చేసింది. దాని దోరణి ఒకే విధంగావుంది. నంబూద్రిపాద్ ధోరణి మరొకలా వుంది. అభివృద్ధి నిరోధక పార్టీలతో చేతులు కల్పటానికి కూడా నంబూద్రిపాద్ సందేహించటంలేదు.

కాంగ్రెసును ప్రత్యామ్నాయంగా అతివాద పార్టీలు, ప్రజాతంత్ర శక్తులు ఏకమయి సంఘాను అవలంబించాలని మార్క్సిస్టు పార్టీ కోరుతున్నది. ఆ ప్రజాతంత్ర శక్తులు ఎవరంటే జవాబుచెప్పరు:

అధ్యుదయ, ప్రజాతంత్ర శక్తులు సమైక్యంగా పోరాడినప్పటికీ అవి అన్నీ కలసి ఎన్ని వున్నాయి? ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధి నిరోధకపార్టీలు అధికారంలోకి రావటానికి యిది తోడ్పడదా?

రెండే రెండు మార్గాలు

నేడు దేశంముందు రెండే రెండు మార్గాలున్నాయి. ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలపెట్టుకుంటూ వామపక్ష పార్టీలు కాంగ్రెస్‌లోని వామపక్ష, ప్రజాతంత్రశక్తులతోనలసి సోషలిస్టుదేశాల సహకారంతో దేశాన్ని వామపక్ష దిశగా తీసుకు వెళ్లాలన్న కమ్యూనిస్టుపార్టీ మార్గం ఒకటి.

ప్రస్తుతపార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూలదోసి సంపూర్ణ విప్లవం, పార్టీరహిత ప్రజాస్వామ్యం మొదలైన మహాన విప్లవ వినాదాల ముసుగు క్రింద దేశాన్ని మితవాద నియంతృత్వం వైపు తీసుకువెళ్ళే జయప్రకాశ్ మార్గం రెండవది.

దేశంలోని ప్రతిఒక్కరూ యీ రెండు మార్గాలలో దేనినో ఒకదానిని తెల్పుకొనవలసి వుంది. కురుక్షేత్రంలో జయప్రకాశ్ మాట్లాడుతూ మహాభారత యుద్ధం ప్రారంభమయిందని రెండు పక్షాలుగా చీలి రాజకీయ శక్తులు మోహరిస్తున్నాయని ప్రకటించారు. అవును. యుద్ధం ప్రారంభమయింది. ఏ జయం మనదే. మనకు ఆత్మవిశ్వాసం వున్నది. ఎందువల్ల నంటారా. దేశంలో గల శక్తులు, అంతర్జాతీయంగా వున్న పరిణామాలు మనకుఅనుకూలంగావున్నాయి.

మన పార్టీ నేడు ఒక గొప్ప శక్తిగా నిర్మాణరీత్యా రూపొందింది. సిద్ధాంతరీత్యా సరైన వంథాను అనుసరిస్తున్నది. బూర్జువా పత్రికలు యింతకుముందు ఏమి వ్రాశాయో యిప్పుడు ఏమి వ్రాస్తున్నాయో ఒక్కసారి పరిశీలించండి. 1967 తర్వాతభారత కమ్యూనిస్టుపార్టి నామరూపా లుండవని 1964 లో వ్రాశాయి. కనీసంఏం జరిగింది. నేడుబూర్జువా పత్రికలలో ఏదోఒక పత్రిక మనుగూర్చి సంపాదకీయాలు వ్రాస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టి పెరిగిపోతున్నదని గగ్గోలు పెడు తున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుకు తోక అని నిన్నటిదాక వ్రాశారు. కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీకి తోక అని యిపుడు వ్రాస్తున్నారు. బూర్జువా శక్తులు యింతగా వ్రాయటానికి కారణం మనం సరైన వంథాను అవలంబిస్తున్నందువల్లనే.

తద్దినం బెట్టేవాడి తమ్ముడిలా

చీలిక తర్వాత మార్క్సిస్టుపార్టి దెబ్బతింటూ వస్తున్నది. అర్థిక సంక్షోభం కారణంగా ప్రజలు ప్రజా పోరాటాలలోకి వస్తారని చెపుతున్నది. కాని ఏ పోరాటాలనైనా నిర్వహిస్తే ప్రత్యేకంగా నిర్వహిస్తేచిందా? మనం ఏదైనా పోరాటాలను తద్దినం పెట్టేవాడి తమ్ముడిలా మనతోపాటు పాల్గొంటూ వస్తున్నది.

తేరగా ప్రారంభించిన విముక్తి ఉద్యమంలో ఆ పార్టీ కార్యకర్తలే పాల్గొనటం లేదు.

ఆ పార్టీనుండి విడివడి మన పార్టీలో చేరినవారిని హత్యచేసేఉద్యమాన్ని ప్రారంభించింది చివరకు:

అర్థిక సంక్షోభం

అభివృద్ధి నిరోధకశక్తులకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మన పోరాటాలు కేవలం జాతీయస్వభావంకలవేకాదు. అర్థికసంక్షోభం నుండి దేశం బయట పడటానికి మనం జరిపేపోరాటం కూడ యిందులో యిమిడి వుంది.

దేశం అర్థిక సంక్షోభం నుండి బయట పడాలంటే నానాటికి సంక్షోభంలో క్రుంగిపోతున్న పెట్టుబడిదార్ల దేశాలతో సంబంధాలు తెంచుకోవాలని కోరుతున్నాం

తిరుపతి వార్తలు

రైతులకు దీర్ఘ, స్వల్పకాల రుణాలు

తిరుపతి, డిసెంబరు 21

బడుగు పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రంలోని రైతులకు స్వల్ప కాలిక రుణాల క్రింద సు 200 కోట్లు, దీర్ఘ కాలిక రుణాల క్రింద సు. 180 కోట్లు ఇప్పు చేయబడునని రాష్ట్ర సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు యీ నెల 18 న యిన్నట రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల, ముఖ్య కార్య నిర్వాహణాధికారుల తొలి ప్రాంతీయ మహా సభను ప్రారంభిస్తూ తెలియచేశారు. దీర్ఘకాలిక రుణాలలో రు 90 కోట్లు ఆయకట్టు అభివృద్ధికై ఇప్పు చేయబడుతాయన్నారు

మహాసభకు రాష్ట్ర సహకార భూమి తనఖా బ్యాంకు ప్రధాన నిర్వహణాధికారి శ్రీ బి. రత్న సభాపతి అధ్యక్షత వహించారు. ఆయన పునరుద్ఘాటిస్తూ స్వల్ప వర్షపాతముగల రాయలసీమ జిల్లాల రైతులు ఎల్లప్పుడు వ్యవసాయం పైననే ఆధారపడి కూరలు గనుక వారి శక్తి యుక్తులను గొప్పగా పెంపకము, పాడి పరిశ్రమను మొదలగు ఉప వృత్తులనేవు మన్నించాలని కోరిరి. అప్పుల మంజూరు విషయమున అధికారులు గ్రామాలకువెళ్ళి రైతులకు జ్ఞానము జరుగనివ్వక అప్పులు యివ్వాలని చెప్పారు.

మాంసం తయారుచేసి దూరప్రాంతాలకు ఎగుమతిచేసేందుకై గుంతకల్లునందు జంతువధశాల వెంకోల్పుదలచినట్లు చెప్పారి, కడప లో ఓవర్‌సీస్ ఉత్పత్తి పరిశ్రమను వెంకోల్పుదుమని దీనికి కేంద్రప్రభుత్వం ఋణదిలరకే లైసెన్సు యిచ్చిందని శ్రీ రత్న సభాపతి చెప్పిరి.

సహకారసభలకాన్ని ఆవిష్కరించిన సహకారమంత్రి శ్రీ టి. లక్ష్మారెడ్డి యీ ఏడాది ఖరీఫ్, రాబీసీజన్‌లు రెండింటికికలిసి రూ36 కోట్లు రైతులకుస్వల్పకాలిక అప్పులు వ్యవసాయ పనులకై యివ్వనున్నట్లు చెప్పిరి. రైతులకు అందజేయగల రుణ సహాయంతో దాదాపు 7 లక్షల ఎకరాల భూమి సాగు క్రిందికి రాగలదని చెప్పిరి. ఈ మహాసభ శ్రీ వెంకటేశ్వర వెటెర్నరీ కాలేజి నందు జరిగినది.

పంచాయతీరాజ్ ప్రాంతీయ సదస్సు

పంచాయతీరాజ్ జిల్లా ప్రాంతీయ సదస్సును చెబర్నర్ కళాశాల ఆవరణలో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ పిడతల రంగారెడ్డి యీ నెల 18 వ తేదీన ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడకు పంచాయతీరాజ్ వ్యవస్థను బలపరచి సుస్థిరం చేయవలసి వుంటుందన్నారు. ప్రభుత్వం లోకంలేకుండా అన్ని స్థాయిలలో నిర్ణయాల అమలుకు ఎన్నికైన సేవారికి అవకాశ మివ్వాలని అన్నారు.

ఈ ప్రాంతంలో పదస్సులు చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు జిల్లాకలెక్టర్లు, జిల్లా పరిషద్ చైర్మన్‌లు సమితి అధ్యక్షులు హాజరయ్యారు.

పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ లక్ష్మణ దాస్ అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ కేశవులకు సన్మానం

చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్ కేశవులుగారి తిరుపతి పెనుకలడిన సంక్షేమ సంఘం తరపున యీ నెల 18 వ తేదీన థీమాస్‌రుస్ గార్డెన్‌లో సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ చంద్రశేఖరనాయుడు అధ్యక్షత వహించారు. తిరుపతి కార్మికుల సంఘ అధ్యక్షులు శ్రీ అన్నారావు కాంగ్రెసీవాది శ్రీ సిద్దయ్య నాయుడు తదితరులు మాట్లాడారు.

మంత్రికి రోలింగ్ పట్టణ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ పేరిగిరి రామానుజులు స్వాగతం చెప్పగా చివరలో శ్రీ రామచంద్ర నాయుడు వందనసమర్పణ చేశారు.

200 బెటర్మెంట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు

పదో పంచవర్షప్రణాళికలో 200 మంది బెటర్మెంట్ గ్రాడ్యుయేట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించనున్నట్లు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు (ప్రణాళిక అభివృద్ధి) పెద్దపల్లి పరిపాలనాధికారి శ్రీ యస్. వెంకటరామయ్య తెలియచేశారు.

పై పథకం క్రింద ఎంపికయిన అభ్యర్థులకు నెలకు రూ 4 కోట్ల పెట్టుబడితో వారాంతపు కిరాణాదుకాణాన్ని ఏర్పాటుచేసుకొనుటకు ప్రభుత్వం తోడ్పడుతున్నట్లు కూడా తెలిపారు. పెట్టుబడి కాక సబ్సిడీలు మరుగా పనిచేసే దుకాణాలు ఆకర్షణీయంగా అలంకరించుకొనుట్లు చెప్పారు

సెంట్రేజ్ నిరసనలు

ఉస్మానియాలో డిగ్రీలు పొందినవారికి బాలికి, యూనియన్లకు కల్పించే ప్రతిపాదనలను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సిండికేట్ మన్నాలో తన సమావేశమున అమోదించుట. ఇవి పంచవర్ష ప్రణాళికలో అనుబంధ జరిపవలసిన అంశాల పరిశీలన నార్థం (బూ విశ్వవిద్యాలయం ద్వారా పంపాలని సూచించిన) యూనివర్శిటీ లేనిచో జరిపి. బ్యాంకింగ్ తదుపరి సభ్యులకు ఉపాధ్యాయులు దాగా పెంచుకొనుటకై వెసుకు

ఈ ఉద్యోగాలకుయిచ్చు మొదటి పరిశోధన డిగ్రీకోర్సుగా దుం రేపు ప్రారంభించేందుకు విద్యామండలివారు అమోదించారు.

రాష్ట్రమున అధ్యాపక శిక్షణా కళాశాలల్లో ఉపయోగించేందుకు తెలుగు పాఠ్యపుస్తకాలు ప్రచురించాలన్న తెలుగు సాహిత్య అకాడెమి సూచనలను రూపు దీన ఆమోదించారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం కోరే వారికి అర్హత తరగతిలో మినహాయింపులు యిచ్చేందుకు సరిక్షలు, గ్రేడులు విస్మరించడం వంటివాటిలో సరళాలు యిచ్చేందుకు గాను అధికారులతో ఒక సంఘం ఏర్పాటుచేయడాను మంత్రి అంగీకరించింది. ఈ సంఘంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

అనంతరం జరిగిన వెనెట్ సమావేశంలో డా॥ జన్నారెడ్డి ఉపన్యసిస్తూ, ఆంధ్ర ప్రభుత్వం నుంచి అధిక ఆర్థిక సహకారం సంపాదించుట ద్వారా మరిన్ని కోర్సులు ప్రారంభించేందుకు కృషిచేయుమని కోరిన సభ్యులను కోరారు.

సారాయి అంగళ్ళ బెడద

తిరుమల కొండపైన సారాయి అంగళ్ళ నడప, మాంసపుషాపులవలన భక్తులకు ఇబ్బందులు కలుగుచున్నవని, కాబట్టి వీటిని తక్షణమే నిలిపివేయవలసిందిగా ఆలయ అధికారులు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తిరుమల కొండపైన సారాయి అంగళ్ళ నడప, మాంసపుషాపులవలన భక్తులకు ఇబ్బందులు కలుగుచున్నవని, వారిని అరికట్టేందుకు గాను వెంటనే కొండపైన ఒక మేజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించవలసినదిగా ప్రభుత్వాన్ని ఆర్థిస్తూ తిరుపతి దేవస్థానపు ధర్మకర్తల సంఘం నేటి తమ సమావేశమున ఒక తీర్మానము అంగీకరించినది. సమావేశమునకు ధర్మకర్తల సంఘ చైర్మన్ శ్రీ అన్నారావు అధ్యక్షత వహించింది.

1975 జనవరి మాసమున ఉచిత నేత్ర చికిత్సా కేంద్రాన్ని తిరుపతిలో నిర్వహించాలని బోర్డు అంగీకరించింది. 1974 సం॥ నుంచి ఉచిత నేత్ర చికిత్సా కేంద్రము ప్రతి ఏటా నిర్వహించబడుతున్నది. ఈ కేంద్రమున మందులు, రోగులకు ఆహార, నివాస, వసతి యీవన్నీ బిన్న దేవస్థానమే భరిస్తున్నది. ప్రజల కంటి పైద్యులు పద్మశ్రీ డాక్టరు మోడి యీ కేంద్రమును తమ స్వంత నిధులతో నిర్వహిస్తుండిరి

దేవస్థానమున నిల్వవున్న 1200 కేజీల బంగారాన్ని కరిగించి దళ్ళుగా మార్చి విక్రయించాలని పెట్టుబడుల పెట్టుట ద్వారా మంచి వడ్డీలు సంపాయించాలని బోర్డు నిర్ణయించినది

రు. 181408/- విలువ గల బంగారాన్ని కరిగించి శ్రీ కోదండ రామ స్వామి గర్భగుడి తలుపులకు బంగారు పూత పూయించుటకు బోర్డు తీర్మానించినది.

నాటక పోటీలు

శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్ తిరుపతి, శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ఆవరణలో నాటక, నాటక, ఏకపాత్రాభినయముల పోటీలు 13-16 తేదీలలో నిర్వహించినది. ఈ పుస్తకాలకు 13 వ తేదీ నాయంత్రం తిరుపతి దేవస్థానపు దర్శకర్తలబోర్డు చైర్మన్ శ్రీ చెలికాని అన్నారావు ప్రారంభోత్సవము గావించిరి వివిధ కళలను అభివృద్ధి చేయాలనే అభిలాషతో జానే యీ సంస్థను 20 సంవత్సరాల క్రితం స్థాపించినట్లు చెప్పిరి. నేడు యీ సంస్థ పట్టణమున వున్న వివిధ సాంస్కృతిక సంఘముల సమాన్యగా అభివృద్ధి పొందినందుకు సంతోషము వెల్లడించిరి. నాటక, నాటక పోటీలతోపాటు ప్రస్తుతం కిల్పకళ, నృత్యము, సంగీతము వగైరా అన్ని కళలు అభివృద్ధికై దేవస్థానము కృషి చేయుచున్నట్లు చెప్పిరి. ఇకముందు యీ కళల అభ్యున్నతికై దేవస్థానముతో పాటు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయము కూడ తగిన ప్రోత్సహించవలసినట్లు విశ్వవిద్యాలయ సిండికేటు అంగీకరించినట్లు తెలియజేసిరి. పోటీలలో వాల్గొనిన వారికి 16 వ తేదీ సాయంత్రం శ్రీమతి అన్నారావు బహుమతి ప్రదానముగావించిరి

ధనికులకే దక్కిన అభివృద్ధి ఫలితాలు

కావలి సభలో శ్రీ రంగారెడ్డి

కావలి, డిసెంబరు 21

దేశాభివృద్ధివల్ల లభించిన ఫలితాలు ధనికులకే దక్కాయని ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి కావలి పంచాయతీ సమితి ఆవరణలో యీనెల 17 వ తేదీన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ విధంగా ధనికులకే మొత్తం ఫలితాలు అభివృద్ధి పరిచిన పద్ధతి కాదని, దీనికి పరిష్కారమార్గం అలోచించకపోతే ధనికులకి ప్రమాదం వాటిల్లు నుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ముందు ప్రారంభించిన నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తిచేసుకుని కొత్త వాటికి పోవాలని అన్నారు.

అదనపు కలెక్టరు శ్రీ నాగభూషణం మాట్లాడుతూ, ఈ నాడు దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వం కాదని, మరి గుర్తు పెట్టుకోవాలని. దీనికి ఎంత సంపన్నమైన వారికి తెలియజేస్తున్నారు.

వాంగ్మూలము తన్నవాలు పనిచేసేలా నేనేదులు, ప్రజలు తమ సమస్యలను తాము పరిష్కరించుకొనే మార్గం చూచుకొనడం నేర్చుకున్నారు.

సభకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ మేకపాటి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించారు

సభలో సమితి అధ్యక్షులు శ్రీ తలికి చూపారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అనంత శ్రీనివాసరెడ్డి, మరి దా రెడ్డి ధాన్యకొలు, ఎడుపులు, కాలిలాల్స, పాడు శిల ప్రాజెక్టు, ముంగిగూరు, దవిరి కాల్వల పనులపై ఉపన్యసించారు

అంతకుముందు మంత్రి పంచాయతి సమితి సభ్యుల సభలో ప్రత్యేకంగా వారి సమస్యల విషయంగురించి అడిగి తెల్సుకున్నారు. సర్పంచులు అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఉత్పత్తిపెంపు అవసరత

ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఉత్పత్తి పెంచటం అవసరమని ప్రధాన మంత్రి ఇందిరాగాంధి తెలియ చేశారు. పార్లమెంటు సమావేశాల ముగింపు సందర్భంగా జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూపరిపాలనీయపద్ధతులను మెరుగు పరచవలసిన అవసరం ఎంతైనావుందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ పరిపాలన పరిపాలన పార్టీ సభ్యులను కోరారు. అంతర్జాతీయ సంక్షోభంలో భాగంగా దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను వినియోగించుకొని ప్రతిపక్షాలు రాజకీయంగా లాభంపొందకుండా చేయాలని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి.కె. బారువా కూడా సమావేశంలో ప్రసంగించారు. ప్రజలతో సంబంధాలను పెంచుకోవలసిందిగా వారు కోరారు పార్టీని పటిష్టవంతం చేయటానికి కృషి చేయాలని అన్నారు.

అంబోలనలు ప్రజలకు మేలు కంటే చెడును అధికంగా చేస్తాయని, అభివృద్ధిని అంటువదుస్తాయని అన్నారు.

ఎన్నికల వ్యయాన్ని తగ్గించడం అవసరమని ప్రధాని అన్నారు. కాంగ్రెసుపార్టీ కార్యకర్తలు ఇప్పటినుండే తమ పనిని ప్రారంభించినట్లయితే పోస్టర్లు, అదితరాలకు అధికంగా అర్చుచేయ నవసరం లేదన్నారు

"కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ తో పొత్తు పెట్టుకున్నదన్నమాటలను విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎవరిపై ఆధారపడిలేనది తనపై తాను, ప్రజలపైన ఆధారపడివుందని" అన్నారు. "నువ్వైనా తోడ్పాటు యిస్తే మేము ఎలా కాదనగలం" అని ప్రశ్నించారు. కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీతో పొత్తుపెట్టు కుంటున్నదని విమర్శించిన వార్తలు మార్క్సిస్టు పార్టీ మద్దతును తీసుకుంటున్నాయని అన్నారు ప్రజలను తప్పుదారి పట్టించేందుకే ఈ విధంగా విమర్శిస్తున్నారని, ఈ విషయాలను ప్రజలకు కాంగ్రెసువాదులు వివరించాలన్నారు.

తమ తమ నియోజక వర్గాలలో నిర్మించేటప్పుడు ఎన్నికల తాయిలాలు లాగాగా వుండేందుకు సహకరించాలని అన్నారు.

ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ 'ప్రపంచంలోని ప్రతిదేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని' చెప్పుకున్నారు. ఈ పరిస్థితులలో బీద దేశాలు యింకా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నదని అన్నారు ప్రభుత్వం చర్యలను అదుపుచేయటానికి కృషిచేస్తున్నదని అన్నారు.

అంబాజీపేటలో యువజన సంఘం

అంబాజీపేట, డిసెంబరు 21

తూర్పుగోదావరిజిల్లా అంబాజీపేటలో యీనెల 15 వ తేదీన నాగబత్తులవారిపేటలో యువజనసంఘ వార్షికోత్సవం శ్రీ చింతా ప్రసాదరావు అధ్యక్షతన జరిగినది.

యువజనసంఘ ఆశయాలనుగూర్చి శ్రీయుతులు పండు సుబ్బారావు, కాడుపూడి వెంకటరెడ్డి, జి సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు 17గురు సభ్యులుగల కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో శ్రీచింతా ప్రసాదరావు (అధ్యక్షులు), శ్రీ బి. గోపాలకృష్ణ (ఉపాధ్యక్షులు), శ్రీ ఆర్. సుబ్బారావు (కార్యదర్శి). శ్రీ ఎమ్ సత్యనారాయణ (జాయింటు సెక్రటరీ), శ్రీ ఎమ్. నాగభూషణం (కోశాధికారి)లను ఎన్నికయారు. అంబాజీపేటలో చీకటిబ్యూరిపో పెట్టాలని, పేదలకు యిళ్ళస్థలాలకు పట్టా లివ్వాలని, నీళ్ళ ఉక్కువ్యాక్టరీ వెంటనే నిర్మించాలని తీర్మానాలు చేశారు

లెవి చెల్లించనందుకు జరిమానా

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా మామిడికుదురు గ్రామంకు చెందిన శ్రీ పేడిన శ్రీరామచంద్రమూర్తి అనే వాడ్డి ప్రభుత్వంవారికి లెవీ చెల్లించనందున అమలాపురం అడిషనల్ జ్యూడిషియల్ మజిస్ట్రేటు మాజిస్ట్రేటు శ్రీ పి. వాడు రంగారావు ఒక వెయ్యి రూపాయలు జరిమానా లేక ఆరు మాసములు కఠినశిక్ష విధించారు. అమలాపురం తహశీల్దారు శ్రీ ఎస్. ఎ. రామారావు కేసు పెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున శ్రీముద్దా వాదించారు. జరిమానా విధించబడ్డ శ్రీ రామచంద్రమూర్తి గతంలో రాష్ట్ర అసెంబ్లీకి అమలాపురం నియోజకవర్గం నుండి స్వతంత్రపార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.

చయపతిపై అత్యాచారం

అమలాపురం తాలూకా గంగలమర్రి అగ్రహారంలో కీసంగాని రాధాకృష్ణమూర్తి పోలీసులు అరెస్టుచేసి జైలులోపై పడుదల చేశారు. ఇతను ఒక హరిజన యువతిని నానభంగం చేయాడోయాడని అమె కేకలు వేయగా ప్రజలు వచ్చి కాపాడారని తెలుస్తోంది ఇతనిపై 354 సెక్షనుక్రింద అంబాజీపేట పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇటీవల జరిగినవాటిలో యిది రెండవదని పోలీసులు తగు జాగ్రత్తలు వుండాలని ప్రజలు కోరుచున్నారు

జూనియర్ కాలేజ్ రజతోత్సవం

మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల రజతోత్సవం అత్రేయపురంలో యీ నెల 10 తేదీన జరుపబడింది సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేమళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు సభను స్థానిక శాసన సభ్యులు శ్రీయుత పి భానుతులకం ప్రారంభించారు. కాలేజి వ్యవస్థాపకులైన శ్రీ ముదునూరి రామగోపాలరాజు, శ్రీనంబూరి అప్పారావు చిత్రపటములను తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీయుత్ రేమళ్ళ సాంబ్రాజ్ మహాదాన కాలేజీ అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణ సుబ్బారావు ఆవిష్కరించారు. కాలేజి రజతోత్సవ సంచిక ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు విడుదల చేయబడింది ముఖ్యమంత్రి మాట్లాడుతూ మనకంటే తరువాతి వారికే నివాసం కలుగుతుంది వసతికై ప్రభుత్వం సహాయం చేస్తుందని హామీ యిచ్చారు. అనంతరం అతిథులకు స్థానిక భాషనసభ్యులు శ్రీమతి భానుతిలకం సంచి ఏర్పాటు చేశారు.

రాజమండ్రి వార్తలు

మిని పేపర్ మిల్లుకు శంకుస్థాపన

రాజమండ్రి, డిసెంబరు 20

ఇక్కడికి సుమారు 10 మైళ్ళ దూరంలో గల జేగురుపాడువద్ద ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్స్‌లోని కొంగరపాలెం తోటలో నివుణలు సురకొండ ప్రత్యేకవ్యక్తుల సంయుక్త ఆధ్వర్యాన సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన కొత్తదిగా పేపర్మిల్లుకు శంకుస్థాపన జరిపారు.

ఈ నిరసన వారం ముఖ్యోద్దేశం ప్రస్తుతం ఉద్యోగులు అవలంబిస్తున్న బుజ విధానంలో మార్పులు రావాలియు, ఆతీయ కరణ అయిన 9 సంవత్సరాలు దాటి వారి రూపు ఉద్యోగుల బుజాలు పెద్ద పెద్ద పెట్టు బడి దారులు, భూస్వాములు మాత్రమే ఇస్తున్నాయనియు, ఈ విధానము మారి హక్కు రావలిసిన దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పడ దనియు ఈ పరిస్థితి మారు తీసుకొనటం జరిగినది.

అల్యూమినియం కార్మిక సంఘ వార్షికోత్సవం

అల్యూమినియం రేకు పరిశ్రమల సంఘ ద్వితీయ వార్షికోత్సవం శ్రీ ఆకుల జాతారావు అధ్యక్షతన నెల 17వ తేదీన జరిగింది.

శ్రీ వాక జాతారావు, శ్రీఆకుల కృష్ణబాబు యూనియన్ నిర్మాణ సమస్యలపై మాట్లాడారు.

"కమ్యూనిస్టుపార్టీ మహాసభల నందర్భంగా ప్రతి సభ్యుడు 2/-లు చొప్పున విరాళం ఇవ్వాలని.

"74 సం॥ నుండి ప్రతి కార్మికుడికి రు. 100 లు బోనస ఇవ్వవలసిందే"గా యాజమానులను కోరుతూనూ తీర్మానించారు.

నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు శ్రీ వాక జాతారావు అధ్యక్షులు శ్రీ ఆకుల జాతారావు, ఉపాధ్యక్షులు శ్రీ కాకి సత్యం, ప్రధాన కార్యదర్శి శ్రీ అంకం కృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీ ఆకుల సాతి నాగేశ్వరరావు. కోశాధికారి శ్రీ షేక్ దాహూ మరి 11 మంది సభ్యులు.

రాజబాబుకు అభినందనలు

సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ రాజబాబు యిక్కడి మునిసిపల్ స్కూల్స్ కాంప్లెక్సు. 40 000 రూపాయలు విరాళం ఇచ్చిన సందర్భంగా స్థానిక మునిసిపల్ వర్కర్స్ యూనియన్ శ్రీ వాక జాతారావు ఆధ్యక్షతన సమావేశమై శ్రీ రాజబాబు యిచ్చిన ఉదార విరాళానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించింది.

ప్రైవేట్ వర్కర్ల ఊరేగింపు

తూర్పుగోదావరిజిల్లా ప్రైవేట్ వర్కర్సు యూనియన్ ఆధ్వర్యమున యీనెల 11 వ తేదీన స్థానిక ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆఫీసునుండి కనీస వేతనాలను ప్రైవేటు జీవనులకు వెంటనే అమలు జరిపించాలని ప్రైవేట్ వర్కర్సు పురవీధులలో ప్రదర్శన జరిపారు. ప్రదర్శనకు శ్రీయుతులు మనుగ కృష్ణమూర్తి, కొట్టాపు లక్ష్మణస్వామి, అంక పేడ అప్పారావులు నాయకత్వం వహించారు. ప్రదర్శన అనంతరం జండా ఎంజారోడ్ సెంటర్‌లో జరిగిన సభలో శ్రీ అంక పేడ అప్పారావు, మడతా కృష్ణమూర్తి మాట్లాడారు.

సూర్యాపేటలో బ్యాంక్ అధికార్ల ప్రదర్శన

సూర్యాపేట, డిసెంబరు 21

సూర్యాపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆఫీసర్లు తమ కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ భోజన విరామ సమయంలో బ్యాంక్ ఆవరణలో యీనెల 17 వ తేదీన ప్రదర్శన చేశారు.

గ్రేడ్ I తో II ను వలీనంచేయాలి. సెక్రటరీ ఆఫీసర్లను బ్యాంక్ పర్మనెంట్ ఎంప్లాయీస్‌లో చేరు కోవాలి, యితర దీర్ఘకాల సమస్యలపై యూనియన్‌తో సంప్రతిందామని పేర్కొన్నారు

ఈ ప్రదర్శనలో సంపూర్ణంగా కెనరా బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు

ఖమ్మం జిల్లా ట్రేడ్‌యూనియన్ల సదస్సు

ఖమ్మం, డిసెంబరు 17

ఖమ్మంజిల్లా ట్రేడ్‌యూనియన్ల సదస్సు, యీనెల 14 వ తేదీన ఖమ్మం పట్టణ సంఘం భవనంలో జరిగింది. సదస్సుకు జిల్లాలోవున్న ప్రధానమైన కార్మికసంఘాలు సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ఆర్.టి.సి, మెడికల్, ఎస్.జి.టి, సర్వజన తరగతి ఉద్యోగుల సంఘం, జిల్లాపరిషత్ ఉద్యోగుల సంఘం, నాగార్జునసాగర్ ఎంప్లాయీస్ యూనియన్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, బ్యాంక్, ఎల్.ఐ.సి, ఎ డబ్ల్యు. డి, షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్, రక్షణ కార్మికసంఘంతో పాటుగా ఐ యన్. టి. యు సి తరపున వున్న ట్రేడ్‌యూనియన్ నాయకులు కూడా యీ సమావేశంలో పాల్గొన్నారు. ఇన్నాళ్ళ కొద్దిపాటి చిన్నచిన్న యూనియన్లు కలిగి వున్న మార్క్సిస్టుపార్టీ అధీనంలోవున్న సంఘాలు సదస్సుకుహాజరు కాలేదు.

సదస్సుకు శ్రీ డాన్ మహ్మద్ (ఆర్.టి.సి.) శ్రీ ఎ. నాగయ్య (ఐ.ఎన్.టి.యు.సి.) శ్రీ జేమ్ ఇమాం (పద తరగతి ఉద్యోగుల సంఘం) లను అధ్యక్షవర్గంగా ఎన్నుకున్నారు

వేతన స్తంభన చట్టానికి వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాల్సిన పరిస్థితులను గురించి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ ఎ. రాములు వివరిస్తూ జనవరిలో జరుగనున్న రాష్ట్రావదస్సు ప్రాముఖ్యతను గురించి వివరించారు,

సదస్సులో యింకా తెలంగాణా ఎం. జి. వో. ఐ సంఘం జిల్లాశాఖ తరపున శ్రీ టి. రామయ్య, జిల్లా పరిషత్తు సంఘం తరపున శ్రీ సుబ్బారావు, ఐ ఎన్. టి. యు. సి. నాయకులు శ్రీ ఎ. నాగయ్య, మెడికల్ ఎంప్లాయీస్ సంఘ నాయకులు శ్రీ సి. హెచ్. వెంకటాచారి, శ్రీ యం. సంగయ్య ప్రభృతులు ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తూ మాట్లాడారు.

సదస్సులో చేతన స్తంభన చట్టాన్ని విరమించాలనే తీర్మానంతో పాటుగా ఉద్యోగస్తులపైన విధించిన వృత్తి పన్ను రద్దు చేయాలని, ప్రస్తుతం వున్న రేషన్ కార్డులపైన సరిపోయే నియ్యం, గోధుమలు, ఇతర నిత్యావసర వస్తువులు సప్లయి చేయాలనీ, మొదలైన తీర్మానాలు గావించారు

జనవరి 9 వ తేదీనాడు జరిగే రాష్ట్ర సదస్సునాటికి విపక్ష ట్రేడ్‌యూనియన్ల నుండి సంతకాలు సేకరించాలని, ప్రతి సంఘంపై వునుంచి ప్రతినిధులను పంపాలని కూడా నిర్ణయించారు.

తరువాత శ్రీ యం. కొమరయ్య కన్వీనరుగానూ, వివిధసంఘాలనుంచి ఒక్కొక్క ప్రతినిధి చొప్పున జిల్లా కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభలో 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు

నిజామాబాదు జిల్లా కౌన్సిల్ ఏర్పాటు

హైద్రాబాదు డిసెంబరు 21

వేతన స్తంభన చట్టానికి వ్యతిరేకంగా పోరాటం జరిపేందుకై నిజామాబాదుజిల్లా అఖిల ట్రేడ్‌యూనియన్ల కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. పై కౌన్సిలకు సూపర్‌బజారు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ పండరినాథ్ గౌడ్ అధ్యక్షులుగాను, పి. అంజ్ టి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు శ్రీ శెంగదిర్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికయారు.

నిజామాబాదులో డిసెంబరు 18 వ తేదీన జరిగిన సమావేశంలో పై కమిటీ ఎన్నుకోబడింది. కేంద్రప్రభుత్వంలో అనుబంధించబడిన వివిధ ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులు సమావేశానికి హాజరయారు. ధరలను అరికట్టడంలో వేతన స్తంభన చట్టం పూర్తిగా విఫలమైందనీ ధరలు యింకా తీవ్రంగా పెరిగిపోతున్నాయనీ ఆ సమావేశం అభిప్రాయపడింది

కార్మిక వర్గ వ్యతిరేకచట్టమైన యీ వేతన స్తంభన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని ప్రధానమంత్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి టెలిగ్రాం ద్వారా పంపారు.

బెటర్‌మెంట్ లెవీ చెల్లిస్తే ఎకరం ప్రాజెక్టు నిర్మాణం : ముఖ్యమంత్రి ప్రకటన

పిఠాపురం డిసెంబర్ 21

పిఠాపురం తాలూకా ఎలేరు ప్రాజెక్టును రైతులు బెటర్‌మెంట్ లెవీని చెల్లిస్తే చేపడతామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

పిఠాపురం తాలూకా గెద్దనాపల్లిలో జరిగిన ఎలేరు రైతు మహాసభలో ప్రసంగిస్తూ, ఎకరానికి రు 100 లు చొప్పున బెటర్‌మెంటు లెవీ చెల్లిస్తే ఏప్రిల్ నెలలోనే ప్రాజెక్టుపని ప్రారంభిస్తామన్నారు.

ఈ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేమళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు. సభలో సహకార శాఖమంత్రి శ్రీయుత్ సుబ్బారావు, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ త్యన్నారాయణ, పార్లమెంటు సభ్యులు శ్రీ పణితరావు, శాసన సభ్యులు శ్రీ పద్మనాభం, సమితి అధ్యక్షులు శ్రీ రాజారావు, శాసనసభ్యులు శ్రీ సూర్యనారాయణలు ప్రసంగిస్తూ యీ ప్రాజెక్టు క్రింద రు 48 వేల ఎకరాలు వున్నాయనీ, తక్షణం ప్రాజెక్టు నిర్మించవలసిన అవసరమున్నదనీ, అయితే క్రిందలేని మరో 50 వ

"కొత్తగూడెం హత్యా ఘటనలతో కమ్యూనిస్టుపార్టీకి సంబంధంలేదు"

పోలీసుశాఖ వెఖరిని ఖండిస్తూ డా॥ రాజ్‌బహదూర్‌గౌడ్ లేఖలు

హైదరాబాద్, డిసెంబరు 20

ఈ నెల 18 వ తేదీన కొత్తగూడెం బస్టాండ్‌లో జరిగిన రెండు హత్యలకు, ఎ. పి. టి. యు. సి. కార్యకర్తలకు ఎట్లాంటి సంబంధం లేదని ఎ. పి. టి. యు. సి అధ్యక్షులు శ్రీ రాజబహదూర్ గౌడ్ నేడు యిక్కడ తెలియచేశారు.

ఈ ఘటనలను, ఎ. పి. టి. యు. సి కి, కమ్యూనిస్టుపార్టీకి అంటగట్టడం దురుద్దేశ్య పూర్వకంగా జరిగిందేనని ఆయన తెలిపారు.

పై విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి, పోలీస్‌ఇన్స్‌పెక్టర్ జనరల్‌కు లేఖల ద్వారా తెలియచేస్తారు.

ఆ లేఖలపూర్తి పాఠం ఈ క్రింది విధంగావుంది:

ఈనెల 18వ తేదీన కొత్తగూడెంలో జరిగిన హత్యా ఘటనపై 19 వ తేదీన అసిస్టెంట్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ చేసిన పత్రికా ప్రకటన మీ దృష్టికి తీసుకొని రావడమైనది. ఈ లేఖ వ్రాస్తున్నాను

ఆ ప్రకటన కారణం ఈ లేఖను జత పరుస్తున్నాను, ఆ ప్రకటనలో "కమ్యూనిస్టు పార్టీకి అనుబంధించ బడిన ఎ.ఐ.టి.యు.సి కి చెందిన దాదాపు 10 మంది వ్యక్తులు" జి. ఎస్. టి. యు. సి. కి చెందిన ఇద్దరు కార్యకర్తలను బస్ నుండి బయటకులాగి, బస్ డిపోలోనే కొట్టి చంపారని పేర్కొన బడింది.

ఆ ప్రకటనవల్ల, అందులో ఎ. ఐ. టి. యు. సి. కమ్యూనిస్టుపార్టీపై నిర్దిష్టంగా చేసిన నిందారోపణను నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

ఎ. ఐ. టి. యు. సి కమ్యూనిస్టుపార్టీకి అనుబంధించబడిందని, మాట్లాడటం ప్రజా సంఘాలకు ఒక రాజకీయపార్టీకి వుండే సంబంధాలను గురించి అసిస్టెంట్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్‌కు తెలియకపోవడం వెల్లడవుతున్నది.

ఇంకా హేయమైన విషయమేమంటే ఒక హత్యకేసులో కార్మికులయూనియన్‌ను, పార్టీని ఇరికించడం ద్వారా ముందే ఒక నిర్ణయానికి రావడం, విచారణకు భంగం కల్గించడమే అవుతుంది.

నేను కొత్తగూడెంలో 18 వ తేదీ రాత్రి, 19 వ తేదీ వున్నాను.

ఈ ఘటనకు రాజకీయ కారణంగాని, ప్రేమ్ యూనియన్ వివాదాలుగాని కారణం గాదు. ఇదికేవలం వ్యక్తిగతమైనదేనని గా నిర్ధారణ అయింది.

19 తేదీ రాత్రి 2గంటల తరువాత మేము స్ట్రైక్‌కమిటీ సభ్యులు దాడులు చేయబడి, 19 తేదీ తెల్లవారుజామున యూనియన్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం జరిగింది.

వెంటనే కొంత సేపటిలో ఎ. ఐ. టి. యు. సి యూనియన్ నాయకత్వం, ఇద్దరు జి. ఎస్. టి. యు. సి కార్మికుల హత్య చేశారని లారీలో తిరుగుతూ మైకులో ప్రచారం చేయడానికి అనుమతించడం జరిగింది ఇందువలన ఉద్రిక్తతను పెంచడం జరిగింది.

నేను ఈ ప్రచారాన్ని వినడంలోనే యూనియన్ నాయకులకు వెంటనే గనుల వద్దకు వెళ్ళవని కొనసాగేటట్లు చూడమని సలహా ఇచ్చాను.

సాధారణంగా వ్యక్తిగత కలహాలను ఎవ్వరూ రాజకీయ రంగు పూయడానికి అనుమతించడం జరగదు

శ్రీ మోసం నర్సయ్య, రాధాకృష్ణ తదితరులు కంపెనీ అధికారులతోనాలు క్లబ్‌లో వున్నారు. ఈ కేసులో ఇరికించబడిన 6 వ ఇంక్లైన్‌లో వున్న ఇతర కుర్రవాళ్ళు ఆ సమయంలో 9 వ ఇంక్లైన్‌కు వచ్చారని చెప్పడం టీహించవలసిన విషయం. మా కార్యకర్తలు ఎవరూ ఈ వివాదంలో పాల్గొనడం గాని, ఇటువంటి చర్యల్లో మా యూనియన్ పాల్గొనే కారణమూ లేదు

సింగరేణిలో పోటీసంఘాలు వున్నాయి. మా యూనియన్ విధానాలు, కార్యక్రమాల విషయంలో ఎవరూ వేలెత్తి చూపలేదు.

గతంలో గోలకొండపూర్ హత్య కేసులో యూనియన్ నాయకులను ఇరికించడానికి ఇలాంటి హేయమైన ప్రయత్నాలు జరిగాయి. వారు రెచ్చిపోయిన ప్రజలను నష్టడానికి ప్రాణాలనుకూడా లెక్కచేయకుండా ప్రయత్నించినందుకు వారిని యీ కేసులో యిరికించడం జరిగింది

వ్యక్తిగతంగా చేసిన హత్యాదులపై అరెస్టులు చేసేముందు పోలీసులు తమ సొంతవిచారణ జరపలేదనిభావిస్తున్నాను. అందుచేతనేపోటీ యూనియన్‌ను లారీలో మా యూనియన్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టేప్రచారం చేయడానికి అనుమతించడం జరిగింది. వాస్తవానికిపోటీ యూనియన్‌వారులారీలో దంగెగుతూ వచ్చి 19 తేదీ రాత్రి 12 గంటలకు మా యూనియన్ ఆఫీసుమీద రాళ్ళు విసరడం, యూనియన్ నాయకులను దుర్భాషలాడుతూ దాడులు యివ్వడం జరిగింది

గొనుపై కత్తిపోటును పేర్కొంటూనే, తరువాత జరిగిన హత్యలను ఈ ఘటన నుండి ఉద్దేశ్యపూర్వకంగానే వేరు చేసి, కమ్యూనిస్టు పార్టీ వర్కర్సు యూనియన్‌పై కాకమ్మ కథలతో దీర్ఘకాలంగా యూనియన్‌ల మధ్య, వుంటున్న వైరాలు అన్న కట్టుకథను సృష్టించిందువలన నేను ఈ విన్నయానికి రావల్సివస్తోంది

తీవ్రమైన యీ విషయాన్ని మీ దృష్టికి తెచ్చి, అన్నిటిని కేసులు బనాయించకుండా తోక్యం లేనుకోమని కోరుతూ ఈ లేఖ వ్రాస్తున్నాను.

పోలీస్ ప్రకటన

అసిస్టెంట్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ వంతకంతో ఐ. జి. పి. కార్యాలయం విడుదలచేసిన ప్రకటన ఈ క్రింది విధంగావుంది

"18 వ తేదీ దాదాపు సాయంత్రం 6.30 గంటలకు కమ్యూనిస్టు పార్టీకి అనుబంధించబడిన ఎ. ఐ. టి. యు. సి. కి చెందిన 10 మంది వ్యక్తులు కొత్తగూడెం 8 వ ఇంక్లయిన్ బస్‌స్టాండు వద్ద ఆర్. టి. సి బస్సును బలవంతంగా ఆపివేశారు

బస్సులో ప్రయాణంచేస్తున్న సింగరేణి కాలరీస్ కు చెందిన శ్రీ కొల్లిపాక రాజమల్లు (సర్దార్) ఎట్టబోయిన ఎల్లయ్య (షాప్ ఫైరర్)లను బయటకు లాగి బస్ స్టాండ్‌లోనే కొట్టిచంపారు.

మృతులిద్దరు ఐ.ఎన్.టి.యు.సి.లో ముఖ్యమైన సభ్యులు. కాగా వింధితులు ఎ. ఐ. టి. యు సి లు ముఖ్యమైన సభ్యులు ముఠా తగాదాల ఫలితంగా ఈ ఘటన జరిగింది."

బి. యస్‌సి. II పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 22

ఆంధ్ర యూనివర్సిటీ, 1974 అక్టోబరులో నిర్వహించిన బి. యస్ సి. (న్యూ స్కీము) సెకండియర్ పరీక్ష ఫలితాలను యీ దిగువ నిస్తున్నాం:

పుష్కలాలు:- 8181

సెకండ్‌క్లాసు:- 5705 6703 7658 8615

ఫస్టుక్లాసు:- 3002 07 12 33 43 44 49 50 51 53 54 61 66 67 69 70 71 73 77 79 81 83 88 90 94 95 97 159 60 62 66 67 68 72 74 98 241 44 47 64 67 68 70 71 72 73 74 87 91 304 421 23 34 37 38 39 40 55 79 80 547 68 78 90 92 93 95 96 97 601 02 03 05 06 09 10 12 13 16 18 19 20 22 34 35 54 57 64 65 75 91 94 833 37 39 40 45 47 48 50 51 57 58 93 906 49 50 51 52 54 57 59 61 69 72 73 80 83 98

4037 41 44 58 109 10 20 21 22 24 26 27 29 ఎ 32 36 54 67 70 71 72 78 80 264 75 77 80 82 83 88 89 90 92 97 98 305 08 10 12 13 15 17 77 78 80 91 99 400 01 04 04 07 16 17 18 19 20 22 26 27 30 34 35 40 42 44 50 51 52 55 57 61 509 12 13 14 15 16 18 19 20 21 85 600 05 07 13 69 73 76 79 85 87 773 828 40 45 909ఎ 10 32ఎ 40 42 43 56 58 69 88 91 93

5017 92 128 30 32 34 35 37 38 40 42 45 46 47 54 57 75 76 80 81 83 86 87 90 271 72 82 83 86 90 91 92 93 94 97 300 01 02 04 05 06 07 08 09 13 45 56 57 64 84 85 86 88 91 92 95 407 10 17 22 23 24 27 36 37 38 39 42 53 56 65 68 70 74 75 77 78 79 80 82 83 85 88 92 93 94 95 565 67 68 70 75 82 83 85 90 92 93 94 95 97 98 99 604 05 45 48 63 84 85 87 89 90 94 95 94 706 07 13 14 15 17 20 22 23 24 25 27 28 29 30 31 32 33 40 42 46 48 49 50 51 56 61 62 63 64 65 66 69 70 71 73 803 04 05 09 10 26 29 33 35 37 38 87 88 91 97 98 914 25 28 47 67 69 72 74 75 78 నుండి 83 85 86 87 87ఎ 88 89 91

6042 43 46 47 58 59 64 65 67 73 74 77 78 81 85 87 88 89 144 47 48 53 69 70 72 73 74 77 78 217 37 39 42 49 50 51 57 58 60 65 70 74 75 76 79 328 39 41 48 49 50 51 95 405 06 07 20 21 22 26 30 31 32 34 35 36 37 39 41 42 44 45 47 48 87 89 91 92 98 551 52 57 64 79 84 96 97 99 600 01 04 14 21 22 23 24 25 33 36 37 45 48 50 51 54 55 58 62 65 66 70 71 73 74 76 77 78 80 82 83 89 91 93 94 96 99 700 02 04 05 06 09 10 11 12 17 18 21 24 25 27 31 32 33 39 93 94 900 04 21 42 43 48 50 51 53 55 62 65 66 69 70 71 72 73 74 75 77 78 80

7015 16 17 22 23 25 56 110 12 13 20 24 32 41 43 45 50 51 52 54 55 61 64 67 75 80 87 88 241 44 46 47 50 51 77 80 84 98 326 27 28 29 30 37 38 74 85 92 414 43 71 74 79 82 83 85 86 87 88 89 94 93 96 97 99 500 02 03 11 15 16 18 22 30 31 33 35 36 37 41 42 47 50 52 53 57 58 59 61 62 68 69 646 50 51 70 76 78 87 88 90 752 53 66 75 80 87 846 47 57 58 65 77 83 91 918 67 94 97

8006 12 13 14 19 31 32 36 39 42 52 57 58 61 130 31ఎ 80 91 97 201 02 04 19 22 26 30 33 34 40 50 55 56 354 56 57 64 97 99 404 06 07 08 09 10 11 14 16 17 20 21 26 30 39 40 41 45 48 50 57 61 62 63 92 578 93 609 32 33 48 49 50 51 53 54 56 57 59 60 62 65 67

గమనిక: స్థలాభావం కారణంగా పార్టులవారీ ఫలితాలను ప్రకటించడం లేదు.

యం. ఏ. డిగ్రీ

ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ లేబర్ వెల్ఫేర్ (ప్రీవియస్)

పాస్డ్: 3487 88 90 92 నుండి 500 02 03 04 05 08

3509 నెంబరు గల అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది.

యం. యస్‌సి. డిగ్రీ

బ్రాంచ్ IV_జూ ఆలజీ

ప్రీవియస్

పాస్డ్: 637 38 39 40 42 43 44 45 46 47 790 91 93 94 95 96 97 98 99 800 01 02 03 04 05 06 07 08.

799.ఎ నెంబరు గల అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది.

ఫైనల్

ప్రథమశ్రేణి: 809 10 11 14 15 16

ద్వితీయశ్రేణి: 807 08 12 13

బి. ఇడి. డిగ్రీ

పార్టు I (థియరీ)

ప్రథమ శ్రేణి : లేదు

ద్వితీయ శ్రేణి : లేదు.

తృతీయ శ్రేణి : 30 మాత్రమే.

రేడియో

మంగళవారం డిసెంబరు 24

శక 1896 ... పుష్య 3

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కిలోసై)

6.10 భక్తిరంజని - త్యాగరాజ, రామదాస్ కృతులు; 7.15 సంగీత శిక్షణ; 7.30 సంగీత సుధ; 7.45 చిత్రసీమ; 12 05 వందనాని దేశపాండే, 1.10 చిత్రసీమ; 5.30 వందనాని దేశపాండే; 7.45 కవితా స్రవంతి; 8.00 నాటిక; 8.30 క్రిస్మస్ కరోల్స్; 8.45 వందనాని, దేశపాండే; 9.15 క్రిస్మస్ సందేశం; 9.30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే); 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం, తిరుప్పావై, సప్తపది, లక్ష్మీనరసింహ స్తోత్రం, ఆంజనేయ స్తుతి: 7.15 సంగీత శిక్షణ (వీణెయిల్లుకు); 7.30 భక్తి పిక్చర్ గేయాలు: కృష్ణప్రేమ, అవకుశ; 7.45 సుబ్బన్న సంగీత్; 8.20 వయోలిన్; 11.45 చిత్రతరంగిణి: వందంటిసంసారం, మంచి మనసులు, దొరబాబు, ఇంటికోడలు, నోము; 2.10 లలిత సంగీతం; ఎమ్. ఏ. నాగరాజు; 1.10 చిత్రతరంగిణి; 6.20 లలిత సంగీతం ఎమ్ ఏ నాగరాజు; 6.30 పురాణకాలక్షేపం; 7.45 యువవాణి: లలిత సంగీతం; 8.00 మంచి రోజులొస్తే - నాటిక; 8.30 యువవాణి: లలిత సంగీతం; 9.45 సంగీతోత్సవం; 10.30 ప్రసార సమాప్తి.

కుల, మతోన్మాదాలపై సమైక్య పోరాటం

ఆంధ్రా యూనివర్సిటీ ఘటనలపై విద్యార్థి నాయకుల ప్రకటన

విశాఖపట్నం, డిసెంబరు 21

ఆంధ్రయూనివర్సిటీ ఆవరణలో ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు, కుల, మతోన్మాదంపై సమైక్యంగా పోరాడేందుకు విద్యార్థులు ముందుకు రావాలని వివిధ సంఘాల విద్యార్థి నాయకులు ఒకసంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

యూనివర్సిటీ ఆవరణలో ఇటీవల జరిగిన అల్లర్లవల్ల వారు తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తూ యీ అల్లర్లు యూనివర్సిటీ వాతావరణాన్ని కలుషితంచేసి, తాము ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలనుండి విద్యార్థుల దృష్టినిప్రక్కకు మరల్చుతుందని వారు పేర్కొన్నారు.

ఈ ప్రకటనచేసినవారిలో శ్రీ యస్. వెంకటప్పయ్య (ఎ ఐ. యస్. యస్.), ఎ. సుబ్బారావు (యస్.యస్.యు.ఐ.), వీ. వి. సుబ్బారావు (ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్), సి హెచ్. నరసింహారావు (యస్.యస్. ఐ). కె. మురళి (ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీవిద్యార్థి యూనియన్ అధ్యక్షులు) ఎ కె చేన్‌గుప్తా (సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థి యూనియన్ అధ్యక్షులు) వున్నారు.

కులంపేరిట యితరులను నిందించడంలో బయటపడ్డ మతోన్మాద దోరణిని ఖండిస్తున్నాం. దేశంలో అనైక్యతను సృష్టించి దేశపు రోలి వృద్ధిని దెబ్బతీసే ఈ క్రమూరకర దోరణిని ఎలుకంటి రాజీలేకుండా బహిష్కరణ చేసి అణిచి వేయాలని వారు ప్రకటించారు.

"సంక్రాంతి పెండుగు ముందే యూనివర్సిటీ కాలేజీలను మూసివేయడం వివాదకరం. దీనికి ప్రధానదాయిత్వ స్టాఫ్, అడ్మినిస్ట్రేటివుంటే. విద్యార్థుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించడంలో విఫలమైన స్టాఫ్, అడ్మినిస్ట్రేషన్ మొత్తంగా విద్యార్థుల నుండి చేజారి పోయింది. అంతేగాక విద్యార్థులలో మతోన్మాదాన్ని అడ్మినిస్ట్రేషన్, స్టాఫ్‌లో ఒకభాగం రెచ్చగొట్టింది. అందువల్ల పర్షణలు ప్రారంభమయినప్పుడు పోలీసులపైన అడ్మినిస్ట్రేషన్ ఆధారపడింది. ఈ పోరులు పరిస్థితిని మరింత జటిలంచేశాయి, తత్ఫలితంగా పర్షణలవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనలేని అడ్మినిస్ట్రేషన్, కాలేజీలను మూసివేయటంద్వారా పలాయనమార్గంచేపట్టింది" అని వారు పేర్కొన్నారు.

డిసెంబర్ 25 విడుదల! ఓడియం ఆటతో

అధిక ధరలతో ఎన్నో సమస్యలతో సతమతమయ్యే మీకు వినోదం ఇచ్చి ఆహ్లాదపరిచే చిత్రం!

తెలుగుబాటు వీరుడు

ఈస్ట్‌మన్‌కలర్

దర్శకత్వం: A.C. త్రిలోక్‌చందర్

రచనం: రాజశ్రీ

నిర్మలా రిలీజ్

DEVI